: www.aknu.edu.in
: nannayavani@aknu.edu.in
: nannayanewstv
: Adikavi Nannaya University
: 9701293231

విశ్వవిద్యాలయ స్థాయి తొలి తెలుగు వార పత్రిక

# నన్నయ వాణి

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

గౌరవ సంపాదకులు
ఆచార్య మొక్కా జగన్నాథరావు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కుల సచివులు

సంపాదకులు
డా.తలారి వాసు, సహాయాచార్య, తెలుగు శాఖ
పువ్వల ఆనంద్, ప్రజా సంబంధాల అధికారి, కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 2 | సంచిక : 42 | 25-07-2022 | పుటలు : 4

## నన్నయలో యూజీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ మీటింగ్

**18.07.22 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సెమినార్ హాల్ లో సోమవారం యూజీ జాయింట్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ మీటింగ్ ను నిర్వహించారు. విశ్వవిద్యాలయ అనుబంధ డిగ్రీ కళాశాలల నుండి 48 సబ్జెక్టులకు చెందిన బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ లు, కన్వీనర్ లు, కోఆర్డినేటర్లు, సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో నూతన జాతీయ విద్యావిధానం, ఆంధ్రప్రదేశ్


సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయర్ ఎడ్యుకేషన్ సూచనల మేరకు డిగ్రీ నూతన విద్యావిధానాలను అందరూ పాటించాలని తెలిపారు. యాప్సి ఆధ్వర్యంలో జరుగుతున్న లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ లో అన్ని డిగ్రీ కళాశాలల విద్యార్థులచే రిజిస్ట్రేషన్ చేయించాలని చెప్పారు. డిగ్రీ విద్యార్థులచే కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్, ఇంటెన్షిప్, ప్రోజెక్ట్ వర్క్ వంటివి పూర్తి చేయించాలన్నారు. గురువులు బోధన నైపుణ్యాలను పెంపొందించుకుంటూ విద్యార్థులకు అవసరమైన చక్కని మార్గనిర్దేశం చేయాలన్నారు. గోదావరి వాసులందరికీ ఉన్నత విద్యను అందించాలనే ఉన్నత ఆలోచనలతో మహనీయులు స్థాపించిన విద్యాలయాల ఖ్యాతిని మరింత పెంచాలన్నారు. నూతన ఆలోచనలతో విద్యార్థుల ఉన్నతే లక్ష్యంగా గురువులు ముందుకు సాగాలని తెలియజేసారు. తరువాత డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య పి.సురేష్ వర్మ మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీ మొదటి సంవత్సరం పరీక్షల అనంతరం కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్ చేయాలని, రెండవ సంవత్సరం పరీక్షల అనంతరం ఇంటెన్షిప్ చేయాలని, ఆరవ సెమిస్టర్ లో ప్రోజెక్ట్ వర్క్ ఉంటుందని చెప్పారు. డిగ్రీ మూడవ సంవత్సరం 5,6 సెమిస్టర్ లకు సంబంధించిన పాఠ్యాంశాలు ప్రశ్నపత్రాలపై చర్చించి నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య పి.సురేష్ వర్మ, ప్రిన్సిపాల్ ఆచార్య కె.రమణేశ్వరి, డీన్ సిడిసి డా.పి.వెంకటేశ్వరరావు, డీన్ ఎగ్జామినేషన్స్ డా.ఎ.మట్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఖజానాధికారి సత్యనారాయణకు సన్మానం

**20.07.22 (మీడియాసెల్)**
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఫైనాన్స్ ఆఫీసర్ గా విధులు నిర్వహించి జిల్లా ఖజానాధికారి బదిలీ అయిన ఎన్. సత్యనారాయణను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు సన్మానించి అభినందించారు. విశ్వవిద్యాలయం ఈసీ హాల్ లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి వీసీ హాజరై మాట్లాడారు. డిప్యూటేషన్ లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఫైనాన్స్ ఆఫీసర్ గా సత్యనారాయణ మూడు సంవత్సరాలు సేవలందించారని అన్నారు. ఎంతో నిబద్ధతతో పనిచేస్తూ యూనివర్సిటీ ఫైనాన్స్ వ్యవహారాలను చక్క పరిచారని కొనియాడారు. ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లాఖజానాధికారి విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. భవిష్యత్తులో విశ్వవిద్యాలయ ఫైనాన్స్ వ్యవహారాలకు మరింత సహకారాన్ని అందించాలని తెలియజేశారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఓ.ఎస్.డి ఆచార్య ఎస్.టేకి, డీన్స్, ప్రిన్సిపాల్స్, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది సత్యనారాయణ కు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు.


సత్యనారాయణను సన్మానిస్తున్న వీసీ

## వరదల కారణంగా డిగ్రీ సెమిస్టర్ పరీక్ష తేదీల మార్పు

**18.07.22 (మీడియాసెల్)**
గోదావరి వరదలు కారణంగా డిగ్రీ ఆరవ సెమిస్టర్ రెగ్యులర్ మరియు బెక్లాగ్ పరీక్షల, రెండవ సెమిస్టర్ బాక్లాగ్ పరీక్ష తేదీలు మార్చామని ఆదికవి నన్నయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ అన్నారు. సోమవారం యూనివర్సిటీలో దీనికి సంబంధించిన వివరాలను రిజిస్ట్రార్ తెలియజేసారు. ఈ నెల 20,21,22 మరియు 23 తేదీలలో జరగాల్సిన డిగ్రీ ఆరవ సెమిస్టర్, రెండవ సెమిస్టర్ బాక్లాగ్ పరీక్షలను ఆగస్టు 2,3,4,5 తేదీలకు మార్చామని తెలిపారు. మిగిలిన పరీక్షలు 26వ తేదీ నుండి యధావిధిగా జరుగుతాయని అన్నారు. దీనికి సంబంధించిన సమాచారాన్ని యూనివర్సిటీ వెబ్ సైట్ మరియు ఆన్లైన్ మాధ్యమాల ద్వారా అన్ని కళాశాలల ప్రిన్సిపాల్స్ కు తెలియజేసామన్నారు.

## నన్నయలో రావిశాస్త్రి సాహిత్య సమాలోచనంపై అంతర్జాతీయ సదస్సు

### బ్రోచర్ ఆవిష్కరించిన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు

**20.07.22 (మీడియాసెల్)**
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఈనెల 29, 30, 31 తేదీలలో 'రావిశాస్త్రి సాహిత్య సమాలోచనం'పై అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నారని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో బుధవారం అంతర్జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించి వివరాలను తెలియజేశారు.రావిశాస్త్రి శత జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని "రావిశాస్త్రి సాహిత్య సమాలోచనం" పేరుతో మూడురోజుల అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నారని అన్నారు. అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవ సమావేశం విశ్వవిద్యాలయం సెమినార్ హాల్లో జరుగుతుందని, దేశ విదేశాల నుండి పరిశోధన పత్రాలను ప్రెజెంట్ చేసేవారు ఆన్లైన్ విధానంలో చేయవచ్చునని తెలిపారు. సదస్సులో కీలక ప్రసంగం ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు తెలుగు శాఖాధ్యక్షులు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, సమాపనోత్సవ సందేశం ఆచార్య విస్తాలి శంకరరావు తెలుగు శాఖాధ్యక్షులు మద్రాస్ విశ్వవిద్యాలయం అందిస్తారని తెలిపారు. అంతర్జాతీయ సదస్సుకు కన్వీనర్ గా విశ్వవిద్యాలయ తెలుగు శాఖ అధ్యక్షులు డా.కేవీయన్డీ వరప్రసాద్ వ్యవహరిస్తున్నారని తెలిపారు. కో – కన్వీనర్లుగా డా.తలారి వాసు, డా.టి.సత్యనారాయణ, డా. డి. లక్ష్మీనరసమ్మ, డా.పి.ఎ. నాయుడు, డా. పి . రాజశేఖర్,



అంతర్జాతీయ సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ

యస్.రామకృష్ణ, డా. సిహెచ్ . మురలీకృష్ణ, డా.చేకూరి పద్మారావు వ్యవహరిస్తున్నారని తెలిపారు. రావిశాస్త్రి సాహిత్యాన్ని విమర్శనాత్మకంగా విశ్లేషిస్తూ పరిశోధన వ్యాసాలు రాయాలని కోరుతున్నారని అన్నారు. పరిశోధన వ్యాసాలను raavisastry101@gmail.com మెయిల్ కు పంపించాలని, ప్రామాణిక వ్యాసాలను ISBNతో సెమినార్ ప్రొసీడింగ్స్ గా తీసుకొస్తారని అన్నారు. అందరి భాగస్వామ్యంతో ఈ శతజయంతి సదస్సును విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఓ.ఎస్.డి ఆచార్య ఎస్.టేకి, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రమణేశ్వరి, కన్వీనర్ డా.కె.వి.ఎన్.డి. వరప్రసాద్, కో కన్వీనర్ లు పాల్గొన్నారు.

## మంచిమాట

*గడిచిన కాలమే గతాన్ని పూడ్చిపెట్టుగాక, అనంతమైన భవిష్యత్తు మీ ముందుంది.*

*- స్వామి వివేకానంద*



## సంపాదకీయం



# రా. వి. శాస్త్రీయం

"ఈ నోకంలో డబ్బు, యాపారం తప్ప మరేట్నేదు. పశువులు... నోర్లేని సొమ్మలు, ఆటికి నీతుంది. సదువు లేన్దాన్ని నాకూ లేదు. చదువుకున్నోడివి నీకూ లేదు. డబ్బు కోసం నోకం నోకం అంతా అమ్ముడైపోతుంది. నువ్వు, నాను, ఈ బాబు అందరం అమ్ముడైపోతున్నాం. అమ్మకం, అమ్మకం, అమ్మకం తప్ప మరేట్నేదీ ప్రపంచంలో...."

సమాజంలోని ఇటువంటి చేదు వాస్తవాలను తలుచుకున్నప్పుడు హృదయం ఉన్నవాడికి అసహ్యం కలుగుతుంది. ఆగ్రహం కలుగుతుంది. నవ్వు కూడా వస్తుంది. ఇలాంటి విచిత్ర భావ సమ్మేళనాన్ని కథల్లో యిమడ్చగల సత్తా ఉన్న రచయిత రా.వి.శాస్త్రి గారు. అందుకే ఆయన కథలన్నీ పది కాలాలపాటు నిలిచే గొప్ప కథలు అయ్యాయి. శాస్త్రి గారి కథలను చదివిన వారికి ఆయన కథల్లోని ప్రత్యేక శైలి సుపరిచితమే.

వ్యంగ్యంతో హృదయాన్ని పులకింపచేసే కవితాత్మకమైన పలకరింపులు, మధ్య మధ్యలో అధిక ప్రసంగాలు... వీటన్నింటినీ చూస్తున్నప్పుడు ఈ కథ రాచకొండ వారిది అని గుర్తుపట్టొచ్చు. లౌక్యంతో పండిన కథలు ఆయనవి. లోకంలో జరిగే సంఘటనల బాహ్య స్వరూపాన్ని మాత్రమే వర్ణించకుండా ఆ సంఘటనలు హృదయంలో కలిగించే స్పందనకు అక్షర రూపం ఇవ్వడంలోనే శాస్త్రి గారి ప్రత్యేకత కనబడుతుంది. రా.వి.శాస్త్రి గారి కథలు చాలా సందర్భాల్లో నవ్వు తెప్పిస్తాయి, కానీ అవి హాస్య కథలు కావు. కళ్ళమ్మట నీళ్ళు తెప్పిస్తాయి. అలాగని కరుణరస ప్రధానమైనవి కావు.

శాస్త్రి గారి కథలు ఆణిముత్యాలు లాంటివి."ఆరు సారాకథలు" పేరు చెప్పేసరికి రాకెట్ అప్పారావు, నీలయ్యగాడు, రామదాసు, పోలమ్మ మొదలైన సారా ప్రపంచపు మనుషులు జ్ఞాపకానికి వచ్చినట్లుగానే, "ఇంత చదువుకొని, ఇంత ఉద్యోగం చేస్తూ నేనే ఇంత దొంగ వెధవని కదా! మరింక ముద్దాయిలు వెధవలు కాకపోతారా" అనే 'నమ్మకం'తో కోర్టుకు వచ్చిన ప్రతి ముద్దాయికి ఆరు నెలలు శిక్షను గుచ్చేసే మెజిస్ట్రేటులు కూడా జ్ఞాపకానికి వస్తారు. ఇక ప్లీడర్ల సంగతి సరేసరి.


"నా కోపం, నా తాపం, నా దుఃఖం, నా క్యూరియాసిటీ, వగయిరాలు ఇతరులకు తెలియజేయడానికి కూడా నేను కథలు రాసేననుకుంటున్నాను. నా మీద నాకుండే అసహ్యం కొద్దీ కూడా నేను రచన చేసేను.." అని చెప్పుకున్న శాస్త్రిగారు రాసిన కథలు దాదాపుగా అన్నీ మంచి కథలే. కొన్ని చాలా గొప్ప కథలు.

రాచకొండ విశ్వనాథ శాస్త్రి గారి సమగ్ర సాహిత్యం గురించి చర్చించటానికి, పునరాలోచించటానికి, సామాజిక ప్రయోజనం గురించిన ఆలోచనలు చేయటానికి ఒక అంతర్జాతీయ సదస్సును నన్నయ విశ్వవిద్యాలయ తెలుగుశాఖ నిర్వహించటానికి కార్యాచరణ చేయటం సంతోషదాయకమైన విషయం. సాహిత్యం సమాజంలో అంతరికంగా ప్రవహించే ఒక జీవశక్తి. దాని ప్రయోజనాన్ని ఇటువంటి సదస్సుల ద్వారా తెలియజేయడం ఎంతో అవసరం కూడా.

# నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి

## వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు

**21.07.22 (మీడియాసెల్)** విద్యార్థులలో సహజసిద్ధమైన నైపుణ్యాలను, అభిరుచులను వెలికితీయాలని, సృజనాత్మకతను పెంపొందించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో ఇన్స్టిట్యూట్ ఇన్నోవేషన్ సెల్, MHRD & AICTE సహకారంతో ఇంపాక్ట్ లెక్చర్ సిరీస్ ను గురువారం ఆన్లైన్ ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ఉపన్యసించారు. విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడానికి మరియు వినూత్న ఆలోచనలను ఉత్పత్తి చేసే దిశగా ఉన్నత విద్యలో కార్యక్రమాలు ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఇన్స్టిట్యూట్ ఇన్నోవేషన్ సెల్ (ఐఐసీ)ని ప్రారంభించి, వరుసగా లెక్చర్ సిరీస్ ను అందించడం అభినందనీయమన్నారు. ఇటువంటి ఇన్నోవేషన్ సెల్లు విద్యార్థులకు కొత్త ఆలోచనలతో ముందుకు రావడానికి, వాటిని ప్రదర్శించడానికి వేదికతో నిరూపించడంలో సహాయపడతాయన్నారు. ఈ లెక్చర్ సిరీస్‌ల నిర్వహణకు MHRD మరియు AICTE చే ఎంపిక చేయబడిన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఇంజినీరింగ్ విద్యార్థులు అవుట్-ఆఫ్-బాక్స్ పద్ధతిలో ఆలోచించడానికి ఖచ్చితంగా సహాయం చేస్తుందన్నారు. భారతీయ విద్యలో వినూత్నత ఆత్మవిశ్వాసంతో కూడిన విద్యార్థులకు విస్తృత దృక్పథాన్ని కలిగిస్తుందని, తద్వారా మరింత వృద్ధి అవకాశాలకు దారి తీస్తుందన్నారు. తరువాత రిసోర్స్ పర్సన్స్ ఆచార్య ఎస్ వెంకటరమణయ్య , ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ IIM లక్నో "డిజిటల్ యుగంలో ఇన్నోవేషన్ & ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్" అనే అంశంపై డా.వి.రవిబాబు సీనియర్ సైంటిస్ట్ , ఎలక్ట్రో కెమికల్ ప్రాసెస్ ఇంజినీరింగ్ విభాగం CSIR – "సస్టైనబుల్ డెవలప్‌మెంట్ కోసం గ్రీన్ టెక్నాలజీస్" అనే అంశాలపై ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్, కోకన్వీనర్ డా.డి.అప్పలరాజు, ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి, ప్రిన్సిపాల్ ఆచార్య కె.రమణేశ్వరి, డీన్స్, ఇంజనీరింగ్ కాలేజ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు


ఎకనామిక్స్ విభాగం - పారిశ్రామిక సందర్శన


సైకాలజీ ఎడ్యుకేషనల్ టూర్

# నన్నయలో బూస్టర్ డోస్ వ్యాక్సినేషన్

**19.07.22 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో మంగళవారం కోవిడ్ బూస్టర్ డోస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వవిద్యాలయంలో రాజానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది నిర్వహించిన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటి, కరోనా వ్యాక్సిన్ రెండు డోసులు తీసుకొని 6 నెలలు పూర్తయిన ప్రతి ఒక్కరూ బూస్టర్ డోస్ వేయించుకోవాలని, తద్వారా కరోన వైరస్ ను నియంత్రించవచ్చునని అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అంతా వ్యాక్సినేషన్ బూస్టర్ డోసు వేయించుకోవాలని తెలియజేశారు. కరోనా కాలంలో వైద్యులు అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. రాజానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవికిరణ్ ను మరియు సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఓ.ఎస్.డి ఆచార్య ఎస్.టేకి, అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



వ్యాక్సినేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న వీసీ

# స్ఫూర్తి దాతలు బాల గంగాధర తిలక్, చంద్రశేఖర ఆజాద్

**23.07.22 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో శనివారం బాలగంగాధర్ తిలక్ , చంద్రశేఖర్ ఆజాద్ జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్య అతిధిగా రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ హాజరై బాల గంగాధర్ తిలక్ , చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్ఫూర్తి దాతలు బాలగంగాధర్ తిలక్, చంద్ర శేఖర్ ఆజాద్ అని కొనియాడారు. స్వరాజ్యం నాజన్మ హక్కు అని నినదించి, జాతీయ స్ఫూర్తిని రగిలించేందుకు శివాజీ ఉత్సవాలను, గణపతి ఉత్సవాలను ప్రారంభించిన నేత , గొప్ప సంఘ సంస్కర్త, ప్రముఖ రచయిత, పాత్రికేయులు లోకమాన్య శ్రీ బాల గంగాధర్ తిలక్ అని అన్నారు. అలాగే తన పేరులోనే స్వాతంత్ర్యాన్ని చేర్చుకుని బ్రిటిషర్ల చేతిలో చావడం కంటే ఆత్మహత్యే మేలని దేశం కోసం ప్రాణాలు వదిలిన గొప్ప ధైర్యశీలి చంద్రశేఖర్ ఆజాద్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీన్స్ ఆచార్య పి.సురేష్ వర్మ , ఆచార్య వై. శ్రీనివాస రావు, ఆచార్య డి.జ్యోతిర్మయి, ప్రోగ్రామ్ కన్వీనర్ డా.ఎం.గోపాలకృష్ణ, సిఈ ఎస్. లింగారెడ్డి, ఎఆర్ జి.చంద్ర కళ, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరి డా.బి.రామ్ గోపాల్ పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న దృశ్యం

# తెలుగు శాఖ ఫేర్వెల్ పార్టీ సంతోష హేల













## ఆక్వాకల్చర్ డిపార్ట్మెంటులో గెస్ట్ లెక్చర్




ఆదికవి నన్నయ్య విశ్వవిద్యా లయం, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆక్వా కల్చర్ విభాగంలో మంగళవారం ఆక్వా కల్చర్ హెల్త్ మేనేజ్మెంట్ పై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. విర్బాక్ (Virbac) కంపెనీ నుంచి రీజనల్ మేనేజర్ మిస్టర్ ఎమ్. సత్యన్నారాయణ, ఏరియా బిజినెస్ మేనేజర్ మిస్టర్ దామోదర్ గారు, టెక్నికల్ మేనేజర్ మిస్టర్ కె. ఫణీంద్ర కుమార్ గారు, టెక్నికల్ పర్సన్ వినోద్ గారు హాజరయ్యారు. టెక్నికల్ మేనేజర్ మిస్టర్ కె. ఫణీంద్ర కుమార్ గారు ఆక్వా కల్చర్ హెల్త్ మేనేజ్మెంట్ పై విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ మరియు ఆక్వాకల్చర్ విభాగాధిపతి ప్రొఫెసర్ కె. రమనేశ్వరి, జువాలజి హెడ్ డా. విజయనిర్మల, బయోటెక్నాలజీ హెడ్ డా. మట్టారెడ్డి, బయో కెమిస్ట్రీ హెడ్ డా. డి. కళ్యాణి, ఆక్వా కల్చర్ విభాగం అధ్యాపకులు డా. శ్రీధర్ పాల్గొన్నారు. విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందిచటానికి గెస్ట్ లెక్చర్ ఎంతగానో ఉయోగపడుతోంది అని , టెక్నికల్ మేనేజర్ ఫణీంద్ర కుమార్ గారు ఆక్వా కల్చర్ హెల్త్ మేనేజ్మెంట్ పై విద్యార్థుల తో ఫీల్డ్ ఎక్స్పీరియన్స్ షేర్ చేసుకున్నారని ఇది విద్యార్థులకు ఎంతో ఉయోగపడుతుందని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ మరియు ఆక్వా కల్చర్ విభాగాధిపతి ప్రొఫెసర్ కె. రమనేశ్వరి తెలియచేశారు. విద్యార్థులు వారి సందేహాలు నివృత్తి చేసుకున్నారు. భవిషత్ లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిం చాలని అధ్యాపకులు అభిప్రాయపడ్డారు.

## నన్నయ హాస్టల్స్‌ను పరిశీలించిన రిజిస్ట్రార్



ఆదికవి నన్నయ యూనివర్సిటీ బాయ్స్ హాస్టల్, గర్ల్స్ హాస్టల్స్ లోని భోజన నాణ్యతను రిజిస్ట్రార్ ఆచార్య టి. అశోక్ పరిశీలించారు. వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు సూచన మేరకు క్యాంపస్ లోని హాస్పిటల్స్ ను పరిశీలించారు. హాస్టల్ భోజన నాణ్యతను తనిఖీ చేశారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య టి. అశోక్, ఓ.ఎస్.డి ఆచార్యఎస్. టేకి భోజన నాణ్యతను పరిశీలించి, హాస్టల్ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

# పొలిటికల్ సైన్స్ ఫేర్వెల్ పార్టీ















## నన్నయకు బిసిడిఈ ఛైర్మన్ రాక




24.07.22 (మీడియాసెల్) ఈనెల 26,27 తేదీలలో బోర్డు ఫర్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ఎడ్యుకేషన్ (బిసిడిఈ) ఛైర్మన్ (క్యాబినెట్ ర్యాంక్) నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో పలు కార్యక్రమాలకు హాజరవుతారని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదివారం ఉపకులపతి జగన్నాథరావు దీనికి సంబంధించిన వివరాలను తెలియజేసారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం ప్రాంగణానికి 26వ తేదీ మధ్యాహ్నం ఛైర్మన్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, సెక్రటరీ & సిఇఓ ఆచార్య. ఎం.ఎల్.ఎస్.దేవ కుమార్ మరియు అధికారులు విచ్చేస్తారన్నారు. విశ్వవిద్యాలయ అధికారులు మరియు మీడియా సమావేశంలో బోర్డు ఫర్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ఎడ్యుకేషన్(బిసిడిఈ)గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్ ఉద్దేశాలను మార్గదర్శకాలను తెలియజేస్తారన్నారు. అలాగే స్థానిక మేధావులు, ఇంజనీర్లు, వైద్యులు, న్యాయవాదులు, ఎన్.జి.ఓ ప్రతినిధులు, వృత్తిపరమైన సంస్థలు వంటి నిపుణులతో ఛైర్మన్ ముఖాముఖి సమావేశం ఉంటుందన్నారు. 27వ తేదీ ఉదయం బి.సి.డి.ఇ కార్యాచరణలో భాగంగా విశ్వవిద్యాలయం ద్వారా "వికేంద్రీకరణ – పాలన సౌలభ్యం"పై ఫోకస్ గ్రూప్ డిస్కషన్ నిర్వహిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ కోఆర్డినేటర్ గా ఓ.ఎస్.డి ఆచార్య ఎస్.టేకి వ్యవహరిస్తారన్నారు.

# నన్నయలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఎంపిఈడీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఇంటర్ మోరల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ పోటీలలో ఆర్ట్స్ అండ్ కామర్స్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన సుమారు రెండు వందల మంది విద్యార్థులు హాజరయ్యారు.
















# సాంఘిక శాస్త్ర బోధన పద్ధతులు

## (టెట్ పేపర్ 1 & పేపర్ 2)

1) సాంఘిక శాస్త్రం అనే భావనను మొదటిగా ప్రస్తావించిన దేశం ఏది
**అమెరికా**

2)సాంఘిక శాస్త్రం అనే భావన ఏ సం.లో ప్రస్తావనకు వచ్చింది?
**1916**

3)మానవ సంబంధాల అధ్యయనమే సాంఘిక శాస్త్రంగా పేర్కొన్నది?
**మైఖలీస్**

4)సాంఘిక శాస్త్రం యొక్క అవసరాన్ని గుర్తించి విద్యాబోధనలో చేర్చాలని సూచించిన కమిటీ ఏది?
**సెకండరీ విద్యా కమిషన్**

5)సాంఘికశాస్త్ర పాఠ్యాంశాలను ఎలిమెంటరీ పాఠశాలలో ఏ పేరుతో పిలుస్తారు?
**పరిసరాల విజ్ఞానం-1**

6)భారత దేశ విద్యా ప్రణాళికలో సాంఘికశాస్త్ర బోధనను ప్రవేశపెట్టిన సంవత్సరం?
**1952**

7)బోధించడం కోసం ఎంపికచేసిన వివిధ సామాజిక అధ్యయనాల విభాగమే సాంఘిక అధ్యయనం అని పేర్కొన్నది?
**వెస్లీ**

8) సాంఘిక అధ్యయనాలు–మానవుడు, అతని భౌతిక,సాంఘిక అవసరాలకు గల సంబంధాన్ని మరియు మానవ సంబంధాల గురించి తెలియజేస్తూ విద్య ఆశయం ,సాంఘిక అధ్యయనాల ఆశయం ఒక్కటే..అది మానవులను ప్రజాస్వామ్య పౌరులుగా తయారు చేస్తుందని పేర్కొన్నవారు?
**జానీలే మైకేల్స్**

9) సాంఘిక శాస్త్ర లక్ష్యం– సంఘంలోని విద్యార్థి బాధ్యతాయుత ప్రవర్తనని తెలియజేయడం అని పేర్కొన్నది?
**J.M.ఫారెస్టర్**

10) సాంఘిక అధ్యయనాలను పాఠశాల స్థాయిలో ఒక నిర్బంధ పాఠ్యవిషయంగా బోధించాలని సూచించిన కమీషన్?
**సెకండరీ కమిషన్**

11) సాంఘిక శాస్త్ర బోధన యొక్క ప్రధాన ఉద్దేశం?
**సాంఘిక శిక్షణ**

12) 1952 కంటే ముందు సాంఘికశాస్త్ర పాఠ్యాంశాల్లో ఈ విధంగా ఉండేది? –
**చరిత్ర–భూగోళం**

13) భారతదేశంలో 'సాంఘిక' అనే భావనను మొదటిగా పేర్కొన్న సంవత్సరం ఏది?
**1937**

14) ఒక నిర్ణీత స్థలంలో, ఒక నిర్ణీత కాలంలో మానవుడి జీవితమే సాంఘిక అధ్యయనంగా పేర్కొన్నది ఎవరు?
**విక్టోరియా స్కూల్ అధ్యయన కమిటీ**

15) సాంఘిక అధ్యయనం మానవ సమాజ వ్యవస్థీకరణ వికాసాలను, సమాజంలో వర్గాలలో సభ్యునిగా ఉన్న మానవునికి ప్రత్యక్షంగా సంబంధించిన విషయం అని పేర్కొన్న కమిషన్?
**అమెరికా విద్య సెకండరీ కమిషన్**

16) భారతీయ విద్యలో సాంఘిక అధ్యయనం తులనాత్మకమైన ఒక నూతనపదం అని చెప్పిన వారు?
**భారతీయ మాధ్యమిక సంఘం**

17) సాంఘిక అధ్యయనం గుర్తింపు ఎప్పుడు జరిగింది?
**1937 ప్రాతిపదిక విద్య**

18) సాంఘిక శాస్త్ర బోధనను ఒక పరీక్షాంశంగా మార్చాలని పేర్కొన్న కమిషన్?
**కొఠారి కమిషన్**

19) సాంఘిక అధ్యయనాలను పాఠశాల స్థాయిలో వేర్వేరు విషయాలు కింద ప్రవేశపెట్టిన రాష్ట్రం ఏది?
**ఒరిస్సా**

20) భారతదేశంలో వివిధ రాష్ట్రాలు సాంఘికశాస్త్రాన్ని పాఠశాల స్థాయిలో మూలాంశముగా ఎప్పుడు ప్రవేశపెట్టారు?
**1964–66 (కొఠారి కమిషన్)**

21) జాతీయ విద్యా పరిశోధన శిక్షణా సంస్థ రూపొందించిన విద్యాప్రణాళికను అమలుచేసిన సంవత్సరం?
**1988–89**

22)మొదటి జాతీయ విద్యా విధానం అమలు చేసిన సంవత్సరం?
**1968**

23) సాంఘికశాస్త్రానికి అమిత ప్రాధాన్యం ఇచ్చిన రాష్ట్రం ఏది?
**పంజాబ్**

24)యశపాల్ కమిటీ( స్కూల్ బ్యాగ్ కమిటీ) ప్రధాన ఉద్దేశం?
**పిల్లలకు పుస్తకాల బరువును తగ్గించడం**

25) అర్థశాస్త్రాన్ని సాంఘిక శాస్త్రం లో భాగంగా బోధించాలని సూచించిన కమిటీ ఏది?
**ఈశ్వరీ భాయ్ పటేల్ కమిటీ(1977)**

26) ప్రాతిపదిక విద్య( బేసిక్ విద్య )ను భారతదేశంలో ప్రవేశపెట్టినది ఎవరు?
**మహాత్మా గాంధీ**

27) ఆనందదాయక అభ్యసనను సిఫార్సు చేసింది ఎవరు?
**– రామకృష్ణారావు కమిటీ**

28) సంస్కృతి,ఆచారాలనూ, మర్యాదలను, సంప్రదాయాలను అనుసరించే విధంగా విద్యను పొందడం – **సాంఘికీకరణ**

29) సాంఘికశాస్త్ర బోధన పద్ధతుల్లో దేనిని విద్యావేత్తలు ఉత్తమమైనదిగా భావిస్తారు?
**ప్రణాళిక(ప్రాజెక్ట్)పద్ధతి**

30) బోధన పద్ధతుల్లో అతి ప్రాచీనమైన పద్ధతి?
**ఉపన్యాస పద్ధతి**

– డాక్టర్ వి.రామకృష్ణ,
సహాయాచార్య, విద్యా విభాగం, ఆదికవి నన్నయ యూనివర్సిటీ

ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in